**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**
**తేది: 25 మే, 2021.**

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
అమరావతి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. – **జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం : నూతన పరిశ్రమలపై పబ్లిక్ హియరింగ్‌ను వెంటనే వాయిదా వేయాలని కోరుతూ...**

**ఆర్యా!**

ప్రస్తుతం రాష్ట్రంలో కరోనా రెండవ దశ వ్యాప్తి వేగంగా ఉన్న నేపథ్యంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు పబ్లిక్ హియరింగ్ నిర్వహించడం సరికాదు. దీనివలన ప్రజలు పాల్గొని తమ అభిప్రాయాలు చెప్పే అవకాశం లేకుండా పోతుంది. ఫలితంగా పబ్లిక్ హియరింగ్ నామమాత్రపు తంతుగా మారే అవకాశం వుంది. ఇప్పటికే ఈ నెల 12న శ్రీకాకుళం జిల్లా టెక్కలి మండలం లింగాల వలసలో అదే విధంగా నిర్వహించారు. 26వ తేదీన ప్రకాశం జిల్లాలోనూ పబ్లిక్ హియరింగ్ నిర్వహిస్తున్నట్లు పొల్యూషన్ కంట్రోలు బోర్డు ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వం 12 గంటల నుండి కర్ఫ్యూ విధిస్తే పొల్యూషన్ కంట్రోలుబోర్డు మాత్రం మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రజాభిప్రాయాన్ని సేకరిస్తామని ప్రకటించడం కోవిడ్ నిబంధనలను ఉల్లంఘించడమే. ఈ చర్య కరోనా వ్యాప్తికి మరింత పెరగడానికి కారణమవుతుంది. ఈ నేపథ్యంలో పొల్యూషన్ కంట్రోలు బోర్డు ఈనెల 26న చేపట్టిన ప్రకాశం జిల్లా సింగరాయకొండలో ప్రజాభిప్రాయ సేకరణతో సహా అన్ని ప్రజాభిప్రాయ సేకరణలను సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు వాయిదా వేయాలని, శ్రీకాకుళం జిల్లా టెక్కలి మండలంలో జరిగిన తంతుని రద్దు చేసి సాధారణ పరిస్థితులు నెలకొన్న తరువాత తిరిగి ప్రజాభిప్రాయ సేకరణకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి